

మంత్రి కొప్పులను కలిసి మద్దతు తెలుపుతున్న మాదిగ సంఘం నాయకులు

# మంత్రి కొప్పులకే మా మద్దతు

- ధర్మపురి నియోజకవర్గ మాదిగ సంఘం నాయకులు
- వెల్గటూరులో మంత్రిని కలిసి బాసట

ధర్మారం,అక్టోబర్ 24: ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు నియోజకవర్గంలోని మాదిగ సంఘం నాయకులు మద్దతు ప్రకటించారు. బుధవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్‌లో ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఈశ్వర్‌ను మాదిగ సంఘం, మాదిగ ఐక్య వేదిక ముఖ్య నాయకులు బొల్లి నందం, పెర్క బాణేష్, సుంచు మల్లేశం, ఇరుగురాల నర్సయ్య, చొప్పదండి మల్లేశం, రామగిరి మల్లేశం, ఆవునూరి శ్రీకాంత్, తడగొండ రమేశ్, సుద్దాల అరవింద్, కుశనపల్లి రవి, చెవులమద్ది శ్రీనివాస్ తదితరులు కలిశారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి పార్టీని ఓడగొట్టేందుకు తమవంతు ప్రయత్నిస్తామని తేల్చిచెప్పారు. దళితుల ఆర్థికాభివృద్ధికి ప్రవేశ పెట్టిన 'దళిత బంధు' ప్రదాత సీఎం కేసీఆర్‌కు అండగా ఉంటామని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్‌ది ద్రోహం..బీఆర్ఎస్‌ది సంక్షేమం

గోదావరిఖని, అక్టోబర్ 25: 'కాంగ్రెస్‌ది ద్రోహం..మోసం..అని బీఆర్ఎస్‌ది సబ్బండ వర్గాల సంక్షేమం' అని రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం రామగుండం 6,7,8 డివిజన్లలో ఎమ్మెల్యే ప్రజా అంకిత యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన కాంగ్రెస్ పాలన అంటే కటిక చీకట్లు అని అభివర్ణించారు. సంక్రాంతి పండుగకు గంగిరెద్దుల వాళ్లు వచ్చినట్లు.. హైదరాబాద్‌లో భూకబ్జాలు దందాలు చేసి సంపాదించిన డబ్బులతో వచ్చే నేతల మాటలను నమ్మవద్దన్నారు. ఎన్నికల టైంలో రావడం, ఓటింగ్ ముగిసిన వెంటనే పోవడం మాత్రమే వారికి తెలుసని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్ సహకారంతో రామగుండంను రూ.350 కోట్లతో అభివృద్ధి చేశామని చెప్పారు. మెడికల్ కాలేజీ తెచ్చి ఇక్కడి ప్రజల కలనునెరవేర్చామన్నారు. గోదావరి నుంచి వరదనీరు ఇళ్లలోకి రాకుండా కరకట్ట నిర్మించాలని మంత్రి కేటీఆర్‌కు విన్నవించగా సానుకూలంగా స్పందించారన్నారు. 120 కేసులు పెట్టినా తెలంగాణ సాధనలో తాను కీలక భూమిక పోషించానని చెప్పారు. అన్ని వర్గాలకు లబ్ధి చేకూరేలా కేసీఆర్ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను రూపొందించారన్నారు. రైతుబంధు ఎకరాకు ఏడాదికి రూ.16వేలు, తెల్లకార్డుదారులకు కేసీఆర్ బీమా, అన్నపూర్ణ ద్వారా సన్న బియ్యం పంపిణీ, ఆసరా పింఛన్లు రూ.5 వేలకు పెంపు, దివ్యాంగులకు రూ.6వేలు, సిలిండర్ రూ.400లకే చేశారన్నారు. డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, నేతలు మూల విజయా రెడ్డి, కార్పొరేటర్ ధాతు శ్రీనివాస్, స్వరూప, కో-ఆప్షన్ తస్లీం భాను, శ్రీనివాస్, అచ్చ వేణు, పీచర శ్రీనివాస్ కనకం శ్యాంసన్, పొలాడి శ్రీనివాసరావు, విజయ్, గుంపుల లోదెలు, మారుతి, వంగ వీరస్వామి, లతామోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను నమ్మితే గోస తప్పదు

- సీఎం కేసీఆర్ స్కీంలను చూసి బీఆర్ఎస్‌ను ఆదరించండి
- పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- పార్టీలోకి కాంగ్రెస్ నేత గందె మహేందర్
- గులాబీ కండువా కప్పి ఆహ్వానం



మహేందర్‌కు గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 25: కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మితే గోస తప్పదని పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. ప్రజలు ఆలోచించి సబ్బండ వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు. సబ్బితం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత గందె మహేందర్ అనుచరులతో కలిసి పెద్దపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి దాసరి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికీ ఏదో ఒక సంక్షేమ ఫలం అందిందని చెప్పారు. కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్ సారును మూడోసారి సీఎం చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ గ్యారెంటీలను నమ్మితే నిండా మునుగుడు ఖాయమని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ బండారి స్రవంతి శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ చుంచు సదయ్య, మాజీ సర్పంచ్ గంకిడి శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు ఇండ్ల మహేందర్, నీలి అభిలాష్, దొడ్డ సంజీవ్, ఉప్పరి సందీప్, ఎండీ రహీం, వేణు, మహేశ్, రవి, సురేశ్, రవీందర్, సదానందం, చంటి, రవి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఓటేస్తే కరెంట్ కటకటే

- కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో ఎస్సారెస్పీకి పునర్జీవం
- మేజర్ పంచాయతీగా ఉన్న పెద్దపల్లిని జిల్లాగా చేసిన ఘనత కేసీఆర్‌దే
- దాసరి మనోహర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- రాష్ట్ర మున్సిపల్ మంత్రి కేటీఆర్
- పెద్దపల్లి కాంగ్రెస్ నేతలు, మాజీ ఎంపీపీలు బీఆర్ఎస్‌లో చేరిక



మంత్రి కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న తెలంగాణ ఉద్యమకారుడు సలేంద్ర కొమురయ్య

పెద్దపల్లి, అక్టోబర్25 (నమస్తే తెలంగాణ): పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే తెలంగాణలో కరెంట్ కట కట తప్పదని రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. 3 గంటల కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ పార్టీ కావాలా? 24 గంటల కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్ కావాలో? తేల్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాళేశ్వరం ద్వారా ఎస్సారెస్పీకి పునర్జీవం పోసి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా తాగు, సాగు నీటి సమస్య తీర్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. కుల వృత్తులకు ప్రోత్సాహించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేసింది బీఆర్ఎస్ సర్కారు అని గుర్తు చేశారు. రాష్ట్రంలో జీవ సంపద పెంపున్నపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టిపెట్టారని తెలిపారు. బుధవారం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పెద్దపల్లి మాజీ ఎంపీపీలు సత్యనారాయణరెడ్డి, వేముల రామ్మూర్తి, ఉమ్మడి కరీంనగర్ జడ్పీ మాజీ కో-ఆప్షన్ సభ్యుడు హాజీ, కాంగ్రెస్ పెద్దపల్లి పట్టణ మాజీ అధ్యక్షుడు రఫీ ఉల్లాఖాన్‌తో పాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి మరో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో మంత్రి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు హైదరాబాద్‌కు వెళ్లే వాహన కాన్వాయ్‌ని పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కర్ణాటకలో ఒక్క చాన్స్ ఇవ్వండని ప్రాధేయపడితే అక్కడి ప్రజలు నమ్మి ఓటేశారని, ఇప్పుడు రోడ్ల పైకి వచ్చే దుస్థితి నెలకొందన్నారు. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్‌కు 11 సార్లు అధికారమిస్తే తెలంగాణ ప్రజలకు చేసిందేమీలేదని మండిపడ్డారు. కొత్త సీసాలో పాత సారా అన్నట్లు కాంగ్రెస్ నేతలు మరి బహురూపుల వేషాలతో ఒక్క చాన్స్ అంటూ రావడం విడ్డూరంగా ఉన్నదన్నారు. ప్రజలు తస్మాత్ జాగ్రత్త అని అన్నారు. 2014కు మందున్న పరిస్థితులు, స్వరాష్ట్రంలో తొమ్మిదిన్నర ఏండ్లలో జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకోవాలని సూచించారు. కేసీఆర్ భరోసా పేరిట బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను రూపొందించామని, అందులోని 15 పథకాలను మళ్లీ అధికారంలోకి రాగానే అమలు చేస్తామని స్పష్టం చేశారు. రైతుబంధును రూ.16వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారని, ఆసరా పింఛన్లను రూ. 5 వేలకు, దివ్యాంగులకు రూ. 6 వేలకు పెంచుతామని, గ్యాస్ సిలిండర్ రూ. 400కే అందిస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో మేజర్ పంచాయతీగా ఉన్న పెద్దపల్లిని జిల్లాగా చేసిన ఘనత బీఆర్ఎస్ సర్కారుకే దక్కిందన్నారు. ఇందుకు కృషి చేసిన దాసరి మనోహర్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించి మూడోసారి అసెంబ్లీకి పంపించాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకెళ్లి దాసరిని గెలిపించాలని విజ్ఞప్తిచేశారు.



జెండా ఊపి వాహన ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దాసరి

### సీఎస్ఆర్, రామ్మూర్తి సొంతగూటికి చేరడం సంతోషం : ఎమ్మెల్యే దాసరి

ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సీఎస్ఆర్, రామ్మూర్తి తిరిగి సొంతగూటికి చేరడం చాలా సంతోషంగా ఉన్నదని పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని, తప్ప ఇతర పార్టీలతో సాధ్యం కాదని నమ్మి తిరిగి బీఆర్ఎస్ లో చేరుతున్నారన్నారు. రాబోయే కాలంలో పార్టీలో సముచిత స్థానం ఉంటుందని, ఉద్యమ సమయంలో జెండా మోసిన ప్రతి ఒక్కరిని గౌరవంగా చూసుకుంటామన్నారు సీఎస్ఆర్ పెద్దపల్లి లో మూడోసారి దాసరి మనోహర్ రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధిస్తారన్నారని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ విజయం కోసం కలిసికట్టుగా పని చేస్తామన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేరన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను బొంద పెట్టేందుకు కలిసి కట్టుగా పని చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్, జూలపల్లి జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, నాయకులు రాజేందర్‌రెడ్డి, సలేంద్ర కొమురయ్య, హైకోర్టు లాయర్ అవని ఉన్నారు.

### పెద్దపల్లి గులాబీ పార్టీలో చేరికల జోష్

కొంతకాలంగా పార్టీకి దూరంగా ఉన్న ఉద్యమ దళం గులాబీ దండులో చేరడంతో పెద్దపల్లి బీఆర్ఎస్‌లో జోష్ కనిపిస్తున్నది. ఉద్యమ కాలంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా, టీఆర్ఎస్ (బీఆర్ఎస్) వ్యవస్థాపక సభ్యుడిగా పనిచేసిన సీ సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ వేములరామ్మూర్తి గులాబీ గూటికి చేరడంతో పార్టీ మరింత బలోపేతమైందని రాజకీయవిశ్లేషకులు భావిస్తున్నారు.

# గెలిచేది బీఆర్ఎస్సే..మళ్లీ కేసీఆరే సీఎం..

- అబద్ధాల కాంగ్రెస్‌ను జనం నమ్మరు
- వారిచ్చే నగదును చూసి ఓటేయద్దు
- పెద్దపల్లి జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్



ముత్తారంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న పుట్ట మధూకర్

మంథని, అక్టోబర్ 25: 'వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేది బీఆర్ఎస్సే..ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆరే..' అని మంథని ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి పుట్టమధూకర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని సర్వే సంస్థలు, ఇంటెలిజెన్స్ సైతం ఇదే చెబుతున్నాయని అన్నారు. ముత్తారం, కమాన్పూర్‌లో ఆయా మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశాలను బుధవారం వేర్వేరుగా నిర్వహించారు. కమాన్పూర్‌లో జరిగిన కార్యక్రమానికి బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి ఈద శంకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్‌కు ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని ఆరోపించారు. తప్పుడు సర్వేలు సృష్టించి విష ప్రచారానికి తెరలేపుతున్నారని మండిపడ్డారు. గ్యారెంటీ లేని ఆరు పథకాలు, అబద్ధపు మాటలు.. మద్యం బాటిళ్లు.. డబ్బు సంచులతో ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నిస్తున్నదని విరుచుకుపడ్డారు. మంథని ఎమ్మెల్యే తన దగ్గర డబ్బులు లేవనుకుంటూనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటనలో విచ్చలవిడిగా డబ్బు ను ఖర్చు చేశారన్నారు. ఈ ప్రాంత ప్రజల ఓట్లతో గెలిచిన ఆయన విలాసవంతమైన జీవితాన్ని అనుభవిస్తున్నాడని విమర్శించారు. ఏనాడు ఈ ప్రాంత ప్రజల సమస్యలను పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండే తనను ప్రజలు ఓటు ద్వారా ఆశీర్వదిస్తే మంథని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు, సామూహిక వివాహాలు వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతానన్నారు. కార్యకర్తలు 30 రోజుల పాటు సర్కారు సంక్షేమ పథకాలు, తాను నియోజకవర్గంలో చేపట్టి అభివృద్ధి, సంక్షేమం, పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు చేసిన సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు.